# హిట్ వికెట్



గన్నపూడి రాధాకృష్ణమూర్తి

**"మమ్మీ.. మమ్మీ... లిటి స్టోరీస్ మమ్మీ" పసివాడి స్వరం విని వెను దిరిగి చూశాడు సారథి. ఏడెనిమిదేళ్ళ పిల్లవాడు బాలల పుస్తకాల స్టాండ్‌లో పుస్తకం చూపిస్తూ వాళ్ళమ్మ చెయ్యిపట్టి లాగుతున్నాడు.**

"ఉండు నాన్నా చూడనియ్" పవర్ ఆఫ్ పాజిటివ్ థింకింగ్ పుస్తకం తిరగేస్తున్న ఆ స్వరం ఎక్కడో విన్నట్లుగా తోచింది సారథికి.

"లిటిల్ స్టోరీస్ మమ్మీ.. చాలా బాగుందిట మమ్మీ, అభిషేక్ చెప్పాడు. మమ్మీ.. ప్లీజ్.." స్టాండ్ లోంచి పుస్తం తీసుకుని పేజీలు తిర గెయ్యడం మొదలుపెట్టాడు.

"మిమ్మల్ని ఎక్కడో..." సారథి గొంతు విని ఇటు తిరిగి పుస్తకంలో నుంచి తలెత్తి చూసిం దామె.

"అరె నువ్వు సారథి! వాట్ ఎ సర్‌ప్రైజ్!" ఆశ్చర్యం, సంతోషం కళ్ళల్లో మెరుస్తుండగా –

"ఓహ్ వీణా!" సారథి ఆశ్చర్యానికి అంతులేదు. అచేతనంగా చూస్తూ ఉండి పోయాడు.

"హలో హలో నేనే వీణనే ఎలా వున్నావ్ ఏమిటి?" చెయ్యి చాచి షేక్‌హాండ్ ఇస్తూ సార థిని కుదిపేసింది వీణ.

"హలో బాగున్నారా?" గుక్క తిప్పుకుని వర్తమానంలోకి వస్తూ సారథి.

"ఓ ఫస్ట్‌క్లాస్‌గా ఉన్నాను. ఆ బహువచనం అక్కర్లేదు. నేను ఆ వీణనే. కాని మరో ఏడేళ్ళు మీదబడ్డాయి అంతే. ఇదుగో మా వంశీ" కొడుకు తల ప్రేమగా నిమురుతూ పరిచయం చేసింది.

"హల్లో వంశీ!" వంశీ ముందర గొంతు క్కూచుని వంశీ ముఖంలోకి ఆప్యా యంగా చూస్తూ పలకరించాడు సారథి.

"హల్లో అంకుల్ నమస్తే" చేతులు జోడించి నవ్వుతూ బదులిచ్చాడు వంశీ.


"అందగాడు" అక్కున చేర్చుకుంటూ అన్నాడు సారథి.

"సరే ఇక్కడేం చేస్తున్నావ్?" వీణ ప్రశ్న – కొడుకుని మురిపెంగా చూస్తూ.

"వృత్తి రీత్యా ఒకర్ని కలుసుకోవటానికి వచ్చాను"

"సరే ఇంటికి పోదాం పద. అన్నీ మాట్లాడుకుందాం" బయటకు దారి తీసింది వీణ. సారథి అనుసరించాడు.

"మమ్మీ మమ్మీ లిటిల్ స్టోరీస్" వంశీ ఒక చేతిలో పుస్తకంతో రెండో చేత్తో వీణ హ్యాండ్‌బాగ్ లాగాడు.




"సరే సరే తీసుకురా" కౌంటర్‌లో పుస్తకా నికి డబ్బులు కట్టి షాప్‌లోంచి బయటకొచ్చారు.

"పట్టుపట్టాడంటే ఒదలడు" కొడుకుపై సారథితో ఫిర్యాదు – వీణ.

"వీణ రాగంతో శృతి కలపాలిగదా మరి!" ఆటో ఎక్కుతూ సారథి.

* * *

"డాడీ డాడీ ఏం తెచ్చానో కనుక్కో చూద్దాం!" పుస్తకం వెనుక దాస్తూ, తలుపు తీసిన తండ్రిని సవాలు చేశాడు వంశీ.

"ఆ.. అమర్ చిత్రకథ" ఊహించ ప్రయత్నిస్తుంటే "రవీ ఇతనే సారథి. నీకు చెప్పానుగదా! నా క్లాస్‌మేట్ కాలేజీలో" సార థిని భర్తకు పరిచయం చేస్తూ "సారథీ! రవి.. ఎవరో వివరించనక్కర్లేదనుకుంటాను" పరిచ యాలు పూర్తి చేసింది వీణ.

"ఓ.. సారథి.. రండి రండి. చాలా సంతో షం. మిమ్మల్ని గురించి చాలా చెప్పింది వీణ" సారథితో కరచాలనం చేస్తూ లోపలికి ఆహ్వానిం చాడు రవి. రవి టి షర్ట్ షార్ట్స్‌లో ఉన్నాడు.

"ఉన్నట్టుండి ఓడిస్సీలో దర్శనమిచ్చాడు ఈ పెద్దమనిషి. మళ్ళీ ఎక్కడ మాయమౌతాడోనని లాక్కొచ్చేశాను" సారథి ఎదురుగా సోఫాలో కూర్చుంటూ వివరించింది వీణ.

"వెరీ గుడ్. మంచిపని చేశావ్. ఎండలో వచ్చారు తీసుకోండి" ఫ్రిజ్‌లోంచి కూల్‌డ్రింక్స్ తీసి సారథికి, వీణకు అందిస్తూ అన్నాడు రవి.

"అవునూ తమకు ఇంతవరకూ షేవ్, స్నానం చెయ్యాటానికి తీరిక దొరకలేదా స్వామీ?" రవిని పరిశీలించి చూస్తూ అడిగింది వీణ.

"సారీ! ఇందాకట్నించి చిన్న ప్రోబ్లెం డి బగ్ చెయ్యాలని ప్రయత్నిస్తున్నాను. క్షమించండి. సారథీ ఒక అయిదు నిమిషాలు.. ఇప్పుడే వచ్చి మీతో జాయిన్ అవుతాను" లోపలికి వెళ్ళాడు రవి.

"కానియ్. ఆ కంప్యూటర్స్ నీ మొదటి

భార్య వెళ్ళిరా" వీణ గొంతు వినే లోపల్లే రవి అదృశ్యమయ్యాడు.

"మమ్మీ నేవెళ్ళి బెడ్‌రూంలో చదువుకోనా?" అంటూ తల్లి అనుమతికి ఎదురు చూడకుండా "బై అంకుల్" అని సారథికి చెప్పి మాయమైనాడు వంశీ.

"ఊ పద! ఆయనకు కంప్యూటర్, నీకు పుస్తకాలు ఉంటే చాలు" వీణ వ్యాఖ్య వినడానికి హాల్లో సారథి ఒక్కడే మిగిలాడు.

"మీ పెళ్ళెప్పుడయింది?" సారథి ప్రశ్న.

"ఆరు సంవత్సరాలు దాటింది" వీణ జవాబు.

"మరి.." వంశీ వెళ్ళిన వైపు చూస్తూ ప్రశ్న సగంలో ఆపేశాడు సారథి.

"ఓ అదా మాకు సంతానం కలిగే అవకాశం లేదని తెలిసి వాడ్ని అనాథాశ్రమం నుంచి తెచ్చుకున్నాం" సారథి కళ్ళలోకి సూటిగా చూస్తూ నిశ్చలంగా సమాధానం. ఆ కళ్ళలోకి అలాగే చూస్తుండిపోయాడు సారథి. ఆ కళ్ళ వెనక కదిలే ఆలోచనల నీడ కూడా ఎదుటి వ్యక్తికి కనిపించదు. ఎదుటి వ్యక్తి మనసు లోతుల్లోకి గాలం వేసి ఆలోచనలను బయటికి లాగగల సమ్మోహనాస్త్రాలు ఆ నయనాలు. మనిషిలో చలాకీతనం ప్రౌఢత్వానికి పీట వేసింది.

"ఏయ్ ఏమిటా చూపు?" గద్దింపులాంటి వీణ స్వరంతో ప్రస్తుతంలోకి వచ్చాడు సారథి.

"నోట్‌బుక్ నుంచి రెఫరెన్స్ బుక్ లెవెల్‌కి ఎదిగిపోయావు వీణా!

అమ్మవు కాలేకపోయినా, కడుపారడిపుచ్చే అమ్మవైనావు"

"బాజా ఆపి నువ్వేం చేస్తున్నావో చెప్పు" నవ్వుతూ వీణ.

"బడిపంతులు.. బతకలేక బడి పంతులు"

"నేనొప్పుకోను. బతుకుబాట వేసేవాడు బడిపంతులు" సీరియస్‌గా అన్నది వీణ.



"తను బతకలేకపోయినా"

"అది అలనాడు"

"ఏమిటి ఏదో అలనాడు పలనాడు అని లెక్చరిస్తోంది వీణ! సారీ మిమ్మల్ని ఇలా వదిలి వెళ్ళినందుకు" సారథితో అంటూ వీణవైపు తిరిగి "మనం హోటలు కెళ్దామా?" అడిగాడు రవి.

"హోటలుకెందుకు. ఇదిగో మీరు మాట్లాడుతూండండి. నేను లంచ్ సిద్ధం చేస్తా"నంటూ వంటింట్లోకి నడిచింది వీణ.

"మీరేం చేస్తుంటారు?" సారథి అడిగాడు రవిని.

"కంప్యూటర్ సాయంతో ఆటోమొబయిల్ డిజైన్"

"చాలా మేత మెదడుకి!"

"అవును – కాదు. ఒకసారి సెటప్ అయిం దాకా మెదడుకు మేతే. ఆ తర్వాత యాంత్రికం ఐపోతుంది. అవును మీరు క్రికెట్ చాలా బాగా ఆడతారట వీణ చెప్పింది"

"అది ఆవిడ మంచితనం"

"వీణ ఎవర్ని గురించి అబద్ధం చెప్పదు. మీరు చెప్పండి మీరు క్రికెట్ ఎందుకు మానేశారు?" రవి కుతూహలంగా అడిగాడు.

* * *

క్రికెట్.. క్రికెట్.. డాడీ పక్కన కూర్చుని టివీలో చూస్తున్నప్పుడు అయింది తనకు క్రికెట్‌లో శ్రీకారం. శివశివాని స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నప్పుడు తను నర్సింగ్‌తో కలిసి మొదటిసారి ఆటస్థలానికి వెళ్ళాడు. అంతా హైక్లాసులవాళ్ళు పెద్ద పిల్లలు ఆడుతున్నారు. ఫీల్డింగ్ చేస్తూ బౌండరీ లైను దగ్గర నుంచున్న అతన్ని దగ్గరికెళ్ళి "నేనూ ఆడతా" నన్నాడు బిక్కగా. ఆ అబ్బాయి తనకు రెట్టింపు సైజులో ఉన్నాడు. నల్లగా చెమటలు కారుతూ ఉక్కు విగ్రహంలా ఎండలో నిగనిగ లాడుతున్నాడు.

"నువ్వా! ఈ ఆటపేరేమిటో తెలుసా?" పరిహాసంగా అడిగాడు పెద్దబ్బాయి.

"తెలుసు. క్రికెట్. గవాస్కర్, విశ్వనాథ్ మన బ్యాట్స్‌మెన్. చంద్రశేఖర్ ప్రపంచంలోనే గొప్ప స్పిన్నర్" అన్నాడు తను.

ఈసారి ఆశ్చర్యపోవటం పెద్దబ్బాయి వంతు అయింది. "నువ్వేం చేస్తావు? బ్యాటింగా బౌలింగా?"

"రెండూను" తన సమాధానం.

"ఊ.. పోయి బౌలింగ్ చెయ్యి చూద్దాం" తనను ఛాలెంజి చేస్తూ "అరేయ్ గోపీ వీడికి బౌలింగ్ ఇయ్యండిరా" అని తనను చూపిస్తూ పెద్దగా చెప్పాడు పిచ్ దగ్గరున్నవాళ్ళకు. పుస్తకాల బాగ్ అక్కడే పడేసి రెండంగల్లో పిచ్ దగ్గరికి చేరుకున్నాడతను. తను వేసిన బంతి లెగ్ సైడ్ పడగానే గ్లాన్స్ చేశాడు బ్యాట్స్‌మన్. తర్వాత బంతి లాంగ్ ఆన్ బౌండరీ కొట్టాడు. "ఇది పురచేతి పురాణం" తన వాటం చెయ్యి వాటం చేసి ఎవరో వ్యాఖ్యానం. తను వేసిన మూడో బంతికి ముందుకొచ్చి ఆడబోయి మిస్ అయ్యాడు. "అరె ఏందిరా? సరిగ్గా ఎయ్" అని అరిచాడు. తను కొట్టలేకపోవటం బౌలింగ్ లోపం అని ధ్వనిస్తూ.

నాలుగో బంతి బ్యాట్‌కి ప్యాడ్‌కి మధ్యగా వెళ్ళి మధ్య స్టంప్‌ను తన్నేసింది.

"దీని.. ఇక్కడేదో రాయి ఉన్నట్లుంది" రాయికి తగిలి బంతి అలా తిరిగినందున తను అవుటయ్యానని తెలుపుతూ స్యూట్‌మీద బ్యాట్‌తో తోటపని ఆరంభించాడు ఆ బ్యాట్స్‌మన్.

ఈసారి బ్యాట్ చుట్టూ ప్రదక్షిణం చేసి వెళ్ళి బంతి ఆఫ్ స్టంప్‌ను తన్నేసింది. ఆ తర్వాత గోపీ – ఆ బ్యాట్స్‌మన్ పేరు – నాలుగుసార్లు అవుటయ్యాడు తన బౌలింగ్‌లో.

అప్పుడు తనకు ఆడటానికి అనుమతి ఇచ్చిన పెద్దబ్బాయి వచ్చి "నువ్వు తప్పుకోరా!" అని గోపీ బదులు తను బ్యాటింగ్ తీసుకుని "ఆ చెయ్యి బౌలింగ్ చూద్దాం" అని మరో ఛాలెంజి విసిరాడు.

తను రెండు ఓవర్లు బౌల్ చేస్తే నాలుగు బౌండరీలు కొట్టాడు. రెండుసార్లు అవుటయ్యాడు.

అప్పట్నుంచి తను స్కూలు టీములో శాశ్వత సభ్యుడైపోయాడు. తను స్కూల్లో చదివిన ఐదు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు అందరికంటే ఎక్కువ వికెట్లు తీసుకుని నాలుగు సంవత్సరాలు అందరికన్నా ఎక్కువ రన్స్ స్కోరు చేశాడు. స్కూలు తరఫున తనను కూచ్ బిహార్ ట్రోఫీ సెలక్షన్స్‌కు పంపారు. సెలక్షన్స్‌లో మొదటిరోజు తన ఆట గమనించిన తర్వాత తనకు బ్యాటింగ్ బౌలింగ్ అవకాశమే ఇవ్వలేదు. నాలుగు రోజుల తర్వాత తిరిగి వచ్చిన తనను –


"బాడ్ లక్. బెటర్ లక్ నెక్స్ట్ టైం" అని భుజం తట్టాడు ప్రిన్సిపాల్.

"బాడ్ లక్ రా!" అన్నారు స్నేహితులు అందరూ.

"సారీ నాన్నా! ఇంతకు మించి నిన్ను ప్రోత్సహించగల స్తోమతు లేదు నాకు" అన్నారు డాడీ. అంటే తనకు అర్థం కాలేదు.

కాలేజీలో చేరాక గ్రౌండ్‌లో అడుగు పెట్టగానే జూనియర్ అని తనకు రాగింగ్ మొదలు. తను బౌలింగ్ రెండు ఓవర్లు చెయ్యగానే అందరి నోళ్ళూ మూతపడినయ్. తనను అవుట్ చెయ్యటానికి కాలేజీ దిగ్గజాలమనుకునే బౌలర్లు అందరూ శతవిధాలా ప్రయత్నించి విఫలులయ్యారు. ఒక్కటే ఒక్క ఎల్.బి.డబ్ల్యు. అవకాశం వచ్చింది. అప్పట్నుంచి తనను వెలివేసినట్లు దూరం చేశారు. తను బౌలింగ్ తీసుకోగానే ఏదో వంకతో అందరూ వెళ్ళి


## హీరోగారి బెదురు



హీరో అర్జున్‌కి విమానమంటే భయమట! అందుకే ఆయన ఎక్కడికెళ్ళినా ఎక్కువగా రైలు ప్రయాణాలు చేస్తాడట. ఓ సారి ఆయనగారు ఎక్కిన విమానం ప్రమాదానికి గురై అత్యవసరంగా దిగాల్సి వచ్చిందట. అప్పటి నుంచి విమానం ఎక్కడమంటే ఎక్కడలేని భయమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. తప్పని పరిస్థితుల్లో తప్పితే, సాధ్యమైనంతగా ఆయన విమానానికి దూరంగా ఉంటారని వినికిడి.

## వి'చిత్ర' వ్యాఖ్య పోటీ ఫలితం – 7

మేము ప్రారంభించిన వి'చిత్ర' వ్యాఖ్య పోటీలో మా ఊహకు మించి పాఠకులు పాల్గొని వ్యాఖ్యలు పంపారు. అందరికీ మా అభినందనలు. మాకు వచ్చిన (03-03-2004 సంచిక) వ్యాఖ్యలలో ఈ క్రింది వ్యాఖ్యను ఉత్తమంగా ఎన్నిక చేయడమైనది.



*"మాకు మేమే సాటి*
*మాకెవరు లేరు పోటీ"*

**పంపినవారు**

**ఎమ్. రామకృష్ణ, విశాఖపట్నం.**

*వీరికి ప్రియదత్త వారపత్రిక మూడు మాసాల పాటు అందజేస్తాము.* – ఎడిటర్

పోయేవారు. తను బ్యాటింగ్ తీసుకుంటే ఫీల్డింగ్ ప్రాక్టీసు అనో మరేదో అనో వెళ్ళి పోయేవారు. ఫస్టు ఇయర్ స్టూడెంట్ అంతా కలిసి ప్రయత్నించగా తనకు యూనివర్సిటీ టీం సెలక్షను ట్రయల్స్‌లో ప్రవేశం దొరికింది. ట్రయల్సులో తన బౌలింగ్‌లో అవుటుకాని బ్యాట్స్‌మన్ లేదు. తను ట్రయల్స్ మొత్తంలో ఒక్కసారి కూడా అవుటు కాలేదు. అయినా తను యూనివర్సిటీ టీంలో సెలక్టు కాలేదు. తను మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు మొదటి సంవత్సరం టీం కాలేజి ఛాంపియన్స్. అలా తను సెకండ్ ఇయర్‌లో ఉన్నప్పుడు సెకండ్ ఇయర్స్, ఫైనల్ ఇయర్‌లోకొచ్చినప్పుడు ఫైనల్ ఇయర్స్ కాలేజీ క్రికెట్ ఛాంపియన్స్. ప్రతి సంవత్సరం తను యూనివర్సిటీ టీం సెలక్షన్సుకెళ్ళి సెలెక్ట్ కాకుండా తిరిగొస్తుండేవాడు.

చదువు మీద శ్రద్ధ తనకు మొదటినుంచీ అంతంత మాత్రమే. తను బి.కాం. తప్పాడు. రిజల్ట్సు వచ్చిన రోజు పేపరు చూసి, తను తప్పిన విషయం గ్రహించి యధాలాపంగా వస్తుంటే –

❋ ❋ ❋

"అప్పుడు ప్రత్యక్షమయిందండీ వీణ" తన కథలో వీణ ప్రవేశం వివరించాడు రవికి సారథి.

"ఆవిడ అలాగే ప్రత్యక్షమవుతూంటుంది. కానీ మీలాంటి టాలెంట్ ఉన్నవాళ్ళకు అవకాశాలు రాకపోవటం నిజంగా శోచనీయం" రవి తన అభిప్రాయం వెలిబుచ్చాడు.

"అది మామూలేగదండీ! మనం ఈ వ్యవస్థనూ, ఈ పాలిటిక్సనూ, ఆశ్రిత పక్షపాతాన్ని మనసా వాచా కర్మణా విమర్శిస్తూనే ఉంటాం. జరిగేవి జరుగుతూనే ఉంటాయ్"

"కరెక్ట్.. ఆ తర్వాత ఏమైంది?" కుతూహలంగా ప్రశ్నించాడు రవి.

❋ ❋ ❋

"సారథీ!" అన్న పిలుపు విని వెనక్కు తిరిగాడు సారథి. తన క్లాస్‌మేట్ వీణ!

"పరీక్ష పోయింది గదూ!" ఆ ప్రశ్నలో జాలి, ఆర్ద్రత లాంటివి పూజ్యం. కేవలం పొడి పరామర్శ.

"అవును" అంతకంటె పొడిగా తన సమాధానం.

"నీతో మాట్లాడాలి. ఇందిరా పార్క్‌కు పోదాం పద" నిర్దేశించి దారి తీసింది. తను అవుననీ కాదనీ అనలేక వీణననుసరించాడు.




**ది** ఇండో–ఆస్ట్రేలియా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీవారి ఆధ్వర్యంలో చెన్నయ్‌లోని కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీ చెన్నయ్ యతిరాజ్ మహిళా కళాశాలలో నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగానూ, వక్తృత్వ పోటీ న్యాయనిర్ణేతగానూ వ్యవహరించిన మద్రాసు హైకోర్టు జస్టిస్ పి.ఆర్. గోకుల కృష్ణన్ మొదటి బహుమతి గెలుచుకున్న విజేత మొహమ్మద్ సిద్ధిక్ ఆజామ్ (మీనాక్షి మెడికల్ కాలేజీ విద్యార్థి) కి అకాడమీ తరఫున రూ.**5000** నగదు బహుమతిని మరియు ప్రశంసాపత్రాన్ని బహూకరిస్తున్న దృశ్యం.

ఎడమ నుంచి కుడికి: శ్రీయుతులు డబ్ల్యు.ఎస్.లక్ష్మణరావు(అకాడమీ కార్యదర్శి), ఆర్.ఎస్. కన్నయ్య (అకాడమీ ఉపాధ్యక్షులు), జస్టిస్ పి.ఆర్.గోకులకృష్ణన్, జస్టిస్ శ్రీమతి సల్మా సల్హావుద్దీన్ (న్యాయనిర్ణేత–ప్రిన్సిపాల్–జస్టిస్ బషీర్ అహమ్మద్ సయ్యద్ కాలేజీ ఎస్.ఐ.ఇ.టి.) డాక్టర్ యు. మొహమ్మద్ (అధ్యక్షుడు ది ఇండో ఆస్ట్రేలియన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ), మొహమ్మద్ సిద్ధిక్ ఆజామ్, జస్టిస్ ఆర్. మాణిక్యం (ఉపాధ్యక్షులు ది ఇండో ఆస్ట్రేలియన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ)

పార్క్ ముందర స్టాల్‌లో ఇద్దరికీ టీ బిస్కట్లు ఆర్డర్ చేసింది. సారథి జేబులో నుంచి డబ్బు తియ్యపోతుంటే ఒకే ఒక చూపుతో అతని చేతులు కట్టేసింది. తను టీకి డబ్బులిచ్చాక లోపలికి దారి తీసింది. ఒక చెట్టుకింద కూచున్నారిద్దరూ. సాయంకాలపు నీరెండ వీణ ముంగురులపైన నటనమాడుతున్నది.

"నువ్వు పరీక్ష ఫెయిలయినందుకు జాలిపడి వోదార్చటానికి ఇక్కడికి తీసుకు రాలేదు" ఏ ఉపోద్ఘాతమూ లేకుండా మొదటి బాణం విసిరింది వీణ.

"మరి?" ప్రశ్నార్థకంగా చూశాడు సారథి. అసలు ఇలా అడగటానికి ఈ అమ్మాయికేమి హక్కుంది? అనే ప్రశ్న తలెత్తలేదు.

"పరీక్ష ఎందుకు పాస్ కాలేకపోయావని" అడుగుతున్నాను."

"అడగటానికి నువ్వెవరు?" అని ఎదురుప్రశ్న వెయ్యలేకపోతున్నాడు. "ఆసక్తి లేక" నిర్లిప్తంగా సమాధానమిచ్చాడు.

"నాకు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. "నువ్వు చాలా బాగా ఆడతావు. కాలేజీలో నువ్వు ఆడిన మాచెస్ అన్నీ చూశాను"

ఆశ్చర్యంతో అవాక్కు అవటం సారథి వంతు అయింది.

"ఆశ్చర్యపోకు. నువ్వు యూనివర్సిటీకి సెలక్ట్ కాకపోయినందుకు నీ అంత బాధ అనుభవించింది నేను" తాపీగా చెప్పింది వీణ.

గుండె లోతుల్లో ఎక్కడో అమృతం బిందువుగా జాలువారింది. అంతకుమునుపు తను ఎరుగని అనుభవం. ఆ మధురానుభూతి పదిలపరుచుకునే ప్రయత్నంలో చెయ్యి ఆసంకల్పితంగా గుండెపై చేరింది.

"ఒక క్లాస్‌మేట్‌గా, ఒక స్నేహితురాలిగా నీ బాధను పరోక్షంగా పంచుకున్నాను. కానీ అంతటితో పరీక్ష ఫెయిలవ్వాలా అని అడుగుతున్నాను."

వీణ కళ్ళలోకి చూశాడు సారథి. స్నేహపూర్వకంగా చనువుతో నిర్మలంగా ప్రశ్నిస్తున్న ఆ చూపులకు కదిలిపోయాడు సారథి.

"అది కాదు 'వీణా!" అప్రయత్నంగా స్నేహం చనువు కలబోసిన ఏకవచన సంబోధన గొంతులోంచి వెలువడింది. వీణ ఏమీ చలించలేదు.

"మరేమిటి?" అన్నట్టు ప్రశ్నార్థకంగా చూసింది వీణ.

"ఇది ఎన్నో ఎదురు దెబ్బ.."

"చెప్పటానికి నీకభ్యంతరం లేకపోతే వినటానికి నేను సిద్ధం" నుదుటిమీది ముంగురులు వెనక్కు తోసుకుంటూ ప్రోత్సహించింది వీణ.

***(మిగతా వచ్చే సంచికలో)***